విశాఖలో పద్మశాలి సంఘానికి స్థలం కేటాయించాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: విశాఖ జిల్లాలో పద్మశాలి కులస్తులకు అన్ని రాజకీయ పార్టీల్లో సముచిత స్థానం కల్పించాలని, పద్మశాలి సంఘానికి సామాజిక భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ రాజకీయ ప్రముఖులకు సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు. ఆదివారం శంకరమఠం రోడ్‌లో ఉన్న పద్మశాలి భవనంలో విశాఖ జిల్లా పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు జీవి నాగేశ్వరరావు, ఆప్కోస్ చైర్మన్ చిల్లపల్లి మోహన్‌రావు, రాష్ట్ర చేనేత విభాగ అధ్యక్షులు గంజి చిరంజీవి, అఖిల భారత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శులు గడ్డం జగన్నాథం, వానపల్లి వెంక ట్రావు, ఉపాధ్యక్షులు వద్ది నరసింహులు, జీవీఎంసీ కో ఆప్షన్ సభ్యురాలు కొప్పల ప్రభావతి, కోస్తాంధ్ర పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి అందే జగదీష్, మహిళా అధ్యక్షురాలు కాపు కళ్యాణి ఆధ్వర్యంలో విశాఖపట్నం జిల్లా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసీపీ నాయకులు గొలగాని శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు జీవియల్ నరసింహరావు, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు, భీమిలి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి కోరాడ రాజబాబు, వైసీపీ ఫ్లోర్ లీడర్

బాణాల శ్రీనివాస్, 14వ వార్డు కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు, వావిలాల సరళ దేవి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

గౌరవ అధ్యక్షులుగా కొప్పల రమేష్, అధ్యక్షులుగా వానపల్లి ఈశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిశెట్టి సూరిబాబు, ప్రధాన కార్యదర్శిగా వానపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పెంటపల్లి సత్యనారాయణ, పప్పు శ్రీనివాసరావు, నీలి రవి, కోశాధికారిగా నామాల అనేష్ కుమార్, మహిళా విభాగ అధ్యక్షురాలుగా గాయత్రి ఫణి కుమారి, యువత అధ్యక్షులుగా కొండపల్లి సతీష్, గౌరవ సలహాదారులుగా కులపాక సన్యాసిరావు, కరణం వెంకటేశ్వరరావు, చిక్కా సత్యనారాయణ, రాపర్తి సుబ్బారావు, కల్లూరి రామూర్తి వ్యవహరించనున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

విశాలాంధ్ర - నక్కపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1976-77లో చదువుకున్న పూర్వ విద్యార్థులు సందడి చేశారు. తమకు విద్యనేర్పిన ఎ.రంగశాయి మాస్టారుతోపాటు కార్యాలయ సిబ్బంది కె.ప్రకాశరావులను ఘనంగా సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి సహ కరిస్తామని కార్యక్రమ నిర్వాహకులు డి.వి.రామారావు, ఎన్.గోపాలా చార్యులు, పోలసానపల్లి నూకయ్యశెట్టి తదితరులు అన్నారు. ఈ విశ్రాంత రెవెన్యూ అధికారి డి.వి.రామారావు, విశ్రాంత పోస్ట్ మాష్టారు ఎన్.గోపాలాచార్యులు, వి.నూకయ్యశెట్టి, రావు గోపాలకృష్ణ, మంచాల రమణ, అల్లు సత్యనారాయణ, శ్రీధరాల నాగేశ్వరరావు, పచ్చిపులుసు హనుమంతరావు, అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిమార్గంలో నడవాలి

విశాలాంధ్ర - హుకుంపేట: ఆధ్యాత్మిక జీవితం మానవునికి గొప్ప వరమని గిరిజనులు ప్రతి ఒక్కరు భక్తి మార్గంలో నడుచుకోవడం అలావాటు చేసుకోవాలని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. ఆదివారం మండలంలోని శోభకోట పంచాయతీ సుంద్రుపుట్టు గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. అక్కడ నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మినరసింహా స్వామి వారి ఆలయంలో భక్తులతో కలిసి భక్తి శ్రద్దలతో విగ్రహ ప్రతిష్ట చేశారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవితం మానవాళికి ఒక వరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూడా రాజు బాబు, స్థానిక పంచాయతీ కార్యదర్శి అనసూయ, మండల వైసీపీ నాయకులు కోటి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లాలం ఎరికిరెడ్డి నాయుడు తీర్థం

విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి: మండలంలో లాలంకోడూరు గ్రామంలో లాలం ఎరికిరెడ్డి నాయుడు, ఆదమ్మల తీర్థాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి కుటుంబీకులు ఎరికిరెడ్డి నాయుడు, ఆదమ్మల విగ్రహాలను దర్శించుకున్న అనంతరం విజేత హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపుని, అలాగే రాష్ట్ర స్థాయి స్త్రీల కబడ్డీ పోటీలను మధ్యాహ్నం మాజీ జెడ్పిటీసీ సభ్యులు లాలం భాస్కరరావు, గ్రామ సర్పంచ్ లాలం రమణమూర్తి, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావులు ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలలో విశాఖపట్నం, ప్రకాశం, గుంటూరు, తూర్పు గోదావరి, విజయనగరం జిల్లా కబడ్డీ జట్లు పాల్గొన్నాయి. కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, మాజీ సర్పంచ్‌లు లాలం సత్యప్రసాద్, లాలం రమేష్ నాయుడు, ప్రసాద్ రాజు వసుధ ఫార్మా, నాగేంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకలు, రాంబిల్లి టిడిపి మండలాధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరారని తప్పుడు ప్రచారం తగదు

విశాలాంధ్ర - చింతపల్లి: సొంత పార్టీ వారికి కండువాలు కప్పి వైసీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన వారు టీడీపీలో చేరారని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని వైసీపీ మండల అధ్యక్షుడు మోరి రవి, చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత అన్నారు. ఆ పార్టీ నాయకులతో కలసి పంచాయతీలోని గూనాల లంక గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు

మాట్లాడుతూ సొంత పార్టీ కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది కార్యకర్తలు తమ పార్టీలో చేరారని ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవీ కాలం పొడిగింపు

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఆంధ్రప్రదేశ్, అనకాపల్లి జిల్లా రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కాలాన్ని రెండేళ్ల పాటు పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి విలేఖరులకు తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ తమపై ఉన్న నమ్మకంతో రెండోసారి కూడా రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నుకున్నందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం పంచాయితీ రాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడుకు, ప్రభావతి కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని చెప్పారు. ప్రభుత్వ పథకాల్లో అమల్లో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. డిప్యూటీ సిఎం, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు సారథ్యంలో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. దీనిపై గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోపరేటివ్ అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - గాజువాక సిటీ: విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్‌ను గాజువాక ఇండస్ట్రియల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (జిప్సా) గాంధీనగర్ గిరీష్ విద్యానికేతన్ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు భాస్కరరావు మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక సామాజిక బాధ్యతతో కూడిన సేవలు సమాజానికి అందించడంలో ముందుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిప్సా అధ్యక్షుడు పాలవలస భాస్కర్‌రావు, కార్యదర్శి బి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వి.మురళీసుందర్, చంద్రమౌళి, రమేష్ నాయుడు, రవికుమార్, వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

తీర్థ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బీడికాడ: మండలంలోని మంచాల గ్రామంలో సోమవారం నిర్వ హించనున్న శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవ పోస్టర్‌ను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు క్యాంపు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాటూరి రమణ, కసిరెడ్డి వెంకటరావు, కసిరెడ్డి రామకృష్ణ, కసిరెడ్డి చిరంజీవి, కసిరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శాప్ లీగ్ షూటింగ్ బాల్ పోటీలో రన్నర్‌గా కేజీబీవీ విద్యార్థిని

విశాలాంధ్ర - భీమిలి: విజయవాడ ఇందిరా గాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో శాప్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ - 21 శాప్ లీగ్ షూటింగ్ బాల్ పోటీలలో భీమిలి కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న బి.ప్రియాంకకు ద్వితీయ స్థానం లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు. ఈ సందర్భంగా పీఈటి లక్ష్మీ, విద్యార్థిని ప్రియాంకను రాష్ట్ర షూటింగ్ బాల్ సంఘం చైర్మన్ రంబా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి జోసెఫ్, ఉమ్మడి కృష్ణా జిల్లా సంఘం కార్యదర్శి కిషోర్ బాబులు అభినందించారు.

మంత్రి అమర్ అందరివాడు: యతిరాజుల

విశాలాంధ్ర - పెందుర్తి: ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అందరివాడు అని వైసీపీ నగర అధికార ప్రతినిధి, నాయుడుతోట హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంఘం వ్యవస్థాపకులు యతిరాజుల నాగేశ్వరరావు కొనియాడారు. ఆదివారం జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రికి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పుష్పగుచ్ఛమందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

అమర్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పుట్టినరోజు సందర్భంగా జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గేదెల మురళీకృష్ణ, గొంతెన నాగరాజు, నీలాపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారిని వాణిజ్య, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ నరసింహ రాజు, ఇన్‌స్పెక్టర్ కనకరాజు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వవచనం పలికారు. పిదప ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గీత కార్మికుల కుటుంబాలకు అన్యాయం చేయొద్దు

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు

విశాలాంధ్ర - మధురవాడ/కొమ్మాది: మధురవాడ గ్రామ సర్వే నెంబరు 274/1లో ఉంటున్న గీత కార్మికులు కుటుంబాలకు అండగా ఉంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు అన్నారు. ఆదివారం ఈ స్థలంలో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి మాట్లాడారు. 271/1 సర్వే నంబరులో 40 సెంట్లు జిరాయితీ భూమిని పాత మధురవాడలో నివాసం ఉంటున్న పేద గీత కార్మికుల కుటుంబానికి చెందిన టేక్ పూడి పెద్ద అప్పన్న, పీస పైడితల్లి తదితరుల వలన అప్పటి మధురవాడ గ్రామ పెద్దలైన పోతిన సత్యనారాయణ మూర్తి, పిల్ల సత్యనారాయణ మూర్తి సమక్షంలో 1957 జులై 17న దస్తావేజు నెంబరు 2020 కొనుగోలు చేసుకొని జీవిస్తున్నారని తెలిపారు. 2001 లో కుటుంబం అవసరాలు కోసం ఇందులో 20 సెంట్లు భూమిని అయిదుగురు వ్యక్తులకు అమ్మారని చెప్పారు. ఈ అయిదుగురు ఈ స్థలాల్లో ఉడా, జీవీఎంసీ అనుమతులతో ఇళ్లు కట్టుకొని జీవిస్తున్నారని తెలిపారు. మిగిలిన 20 సెంట్లు స్థలంలో గీత కార్మికులు పాకలు, షెడ్లు నిర్మించుకొని బతుకుతున్నారని చెప్పారు. 2004 సెప్టెంబరు 24న పోతిన రమణ అలియాస్ పొట్టి రమణ, జీవీఎంసీ పూర్వ 5వ వార్డు కార్పొరేటర్ పోతిన హనుమంతురావు సహకారాలతో (దస్తావేజు నెంబరు 3589) దొంగ రిజిస్ట్రేషన్ చేయించుకొని కె.శివరామ రాజు అనే వ్యక్తికి అమ్మారని తెలిపారు. ఇది తెలిసిన రైతులు న్యాయస్థానంలో, సిట్‌లో ఫిర్యాదు చేసారని, న్యాయస్థానం, సిట్ విచారణ చేసి ఈ భూమి రైతులకు చెందినదని తీర్పు ఇచ్చాయని తెలిపారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దలు సి ఐ డి అధికారులతో బెదిరింపులు చేస్తూ అమాయక గీత కార్మికులను బెదిరించి, భయభ్రాంతులకు సృష్టిస్తు న్నారని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు సిపిఐ వీరికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ నిరసనలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్‌కె రెహమాన్, ఎండి బేగం, వి.సత్య నారాయణ, కె.మేఘారావు, కె.కుమార్, మూగి సూర్యనారాయణ, నారాయణరావు, టి.సత్య నారాయణ, వి.చక్రధర్ పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర - గాజువాక: రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ డిమాండ్ చేసింది. సీపీఐ పోరు బాటలో భాగంగా ఆదివారం చైతన్య నగర్‌లో సీపీఐ పోరు బాట పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జె.స్టాలిన్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్లను తక్షణమే లబ్ధిదారులకు కేటాయించాలని అన్నారు. జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని అన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు స్థలం కేటాయించాలని అన్నారు. ఫిబ్రవరి 22న విజయవాడలో మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గాజువాక నియోజక వర్గం కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ, సీపీఐ నాయకులు జి.ఆనంద్, కె.అచ్యుతరావు, అప్పారి విష్ణు మూర్తి, కే.పోతన్న, సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి: జగనన్న ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. సీపీఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. జగనన్న కాలనీలలో నిర్మాణానికి అవసరమైన వంటి మౌలిక సదుపాయాలను ఏమాత్రం కల్పించలేదని అన్నారు. జగనన్న ఇంటి నిర్మాణానికి 1 లక్ష 80 వేలు ఇస్తున్నారని ప్రస్తుత ధరల ప్రకారం పునాది నిర్మాణం కూడా పూర్తి కాదని ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే దశల వారీ పోరాటాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వియ్యపు రాజు, నారాలశెట్టి సత్యనారాయణ, దొక్కరి హరీష్, పోతురాజు, కొల్లి సత్యారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

చరణ్ గ్రూప్ కబ్జా చేసిన భూమిని అప్పగించరూ

విశాలాంధ్ర - రావికమతం: కంటికి రెప్పలా కాపాడుకుంటూ సాగు చేసుకుంటున్న భూమిని చరణ్ గ్రూప్ కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి విడిపించుకోవడానికి భూ యజమాని నిరాహార దీక్ష చేపట్టారు. మేడివాడ పంచాయతీ బాదనపాడు గ్రామానికి చెందిన పిల్లా నూకరాజు, పిల్లా సర్వేశ్వరరావు కుటుంబ సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ గ్రామంలో నూకరాజు, సర్వేశ్వరరావు తండ్రి పిల్ల అచ్చారావు 1967 సంవత్సరంలో 25 ఎకరాల భూమిని కొనుగోలు చేసి చోడవరం రిజిస్టర్ కార్యాలయంలో రాతపూర్వకంగా రిజిస్టర్ చేయించుకున్నారు. దీనికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం ఆలస్యంగా 1996లో రావికమతం తహశీల్దార్ జారీ చేశారు. ఆనాడు నుంచి అచ్చారావు కుటుంబ సభ్యుల సాగులోనే ఈ భూమి ఉంది. ఈ భూమిలో 14 ఎకరాల భూమిని అచ్చారావు కొడుకులు ఇద్దరికి పంచి మిగిలిన భూమిని అచ్చారావు సాగు చేసుకునేవారు. 1999 సంవత్సరంలో అతను మరణించిన తర్వాత కుమారులు నూకరాజు సర్వేశ్వరరావులు తండ్రి భూమిని కూడా సాగు చేసేవారు. ఈ నేపథ్యంలో బడా రియల్టర్ చరణ గ్రూప్ ఈ సర్వే నెంబర్‌లో భూములు కొనుగోలు చేస్తూ బాధితులు నూకరాజు, సర్వేశ్వరరావు భూమి కూడా కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. మీరు ఇరువురి పేరున ఉన్న 14 ఎకరాల భూమికి నిర్ణయించుకున్న ధర ఇచ్చి భూములు స్వాధీనం చేసుకోగా తండ్రి అచ్చారావు పేరులో ఉన్న భూమిని అక్రమంగా చరణ్ గ్రూప్ కబ్జా చేసుకున్నారు. వెంటనే తమ భూమిని అప్పగించాలని కోరారు.

30న కార్మిక మహాగర్జన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం: ఈనెల 30వ తేదీన జరిగే కార్మిక మహాగర్జనను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధి సింధియా జంక్షన్లో వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకోవాలని ఈనెల 23, 24 తేదీలలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసుల వద్ద దీక్షలు, 25న కలెక్టర్ ఆఫీసు ఎదుట నిరసన, 30వ తేదీన కార్మిక గర్జనను విజయవంతం చేయాలని అన్నారు. 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేల మంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసనసభ్యులు ఏడుగురు పార్లమెంటు సభ్యుల రాజీనామాలతో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు సాధించబడిందని ఇప్పుడు దానిని ప్రైవే టీకరణ చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో హిందుస్తాన్ షిప్ యార్డ్ ఏఐటీయూసీ కార్యదర్శి బోగవెల్లి హరినాథ్, సీపీఐ నాయకులు డి.గోపాల రావు, టి.కామేశ్వరరావు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ప్రజా సంకల్ప బహిరంగ సభతో కేంద్రానికి కనువిప్పు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ అమ్మకాలకు వ్యతిరేకంగా వడ్లపూడి నిర్వాసిత కాలనీలో ఈ నెల 30న జరుగు ఉక్కు సంకల్ప బహిరంగ సభ జయప్రదం చేయాలని కోరుతూ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కణితి మీసేవ గ్రౌండ్లో 12 గంటలు రిలే నిరాహార దీక్షను ఆదివారం నిర్వహించారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, విశాఖ జిల్లా టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు, గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, బి.అప్పారావు, పీతాని భాస్కరరావు, వార్డు కార్పొరేటర్ బొండా జగన్, పోరాట కమిటీ ప్రతినిధులు జె.అయ్యోధరామ్, నీరుకొండ రామచంద్రరావు, కెఎస్ఎన్ రావు, డి.వెంకటరమణ, కె.శ్రీనివాసనాయుడు, చిత్రాల సన్యాసిరావు, వైటి దాస్, దాలినాయుడు, బొడ్డు పైడి రాజు, 87వ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాస్‌రావు తదితరులు మాట్లాడారరు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఉక్కు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.జగ్గారావు, సంతోష్ కుమార్‌రాజు, కాండ్రేగుల బాస్కరరావు, పి.గోవింద రాజులు, ప్రగడ వేణు బాబు, జోతిప్రసాద్, రామచంద్రరాజు, వీరస్వామి, సుబ్బన్న, దాసరి శివ, కె.సోము నాయుడు, కర్రి శ్రీనివాసరావు, తారాజేష్, అప్పలనాయుడు, డి.అప్పలరాజు, బి.గోవింద తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఎంహెచ్‌ఓ

విశాలాంధ్ర - పాడేరు: ఆశా వర్కర్లు ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు మరింత మెరుగైన, నాణ్యవంతంగా కచ్చితత్వముతో అందించాలంటే వారికి చదువు అవసరము ఉన్నదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాష పేర్కొన్నారు. ఆదివారం ఆశ వర్కర్లకు నిర్వహించిన పరీక్షల కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి డా. రమేష్‌తో కలసి సందర్శించారు. జిల్లా నుండి 1570 మంది ఆశా వర్కర్లు పరీక్షలకు హాజరు అయ్యారని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల సందర్శనలో రాష్ట్ర సమన్వయకర్త శ్రీనివాసరావు, జిల్లా సమన్వయకర్త కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా మరుగుదొడ్లు ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ చందక లక్ష్మి ఆదివారం గ్రామంలో ఎ గువయాత పేటలో నిరుపయోగంగా ఉన్న 25 ప్రజా మరుగుదొడ్లు తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా బోర్, కొళాయిలు, విద్యుత్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్సార్ యూత్ నాయకులు షినగం చినరామారావు, చందక అప్పలస్వామి (స్వామి), చందక శంకర్‌రావు, కుప్ప పోతయ్య, స్థానిక 4వ వార్డు మెంబర్ కుప్ప కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల కలయిక

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984-85 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులంతా ఒకచోట కలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు ఐఎస్ సోమయాజులు, కేఆర్‌జే శర్మ, కోరుమల్లి ప్రభాకర్‌రావు, జేడీ సుందరం, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి విద్యార్థులు మామిడి వెంకటేశ్వ రరావు, ధనిశెట్టి తిరుమలేశ్వర్రావు, పి.గురునాథం, ఏ.నాగేశ్వరరావు, వెలగా అప్పారావు, విజయలక్ష్మి, కౌసల్య రాశి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు

విశాలాంధ్ర - చోడవరం: ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు సర్కిల్ సీఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. చోడవరంలోని 5 పరీక్షా కేంద్రాల్లో 1810 అభ్యర్థులకు గాను 1694 మంది హాజరయ్యారు. 116 మంది గైర్హాజరైనట్లు తెలిపారు.

సీలేరు కాంప్లెక్స్‌లో 41.4 టీఎంసీల నీరు

విశాలాంధ్ర - సీలేరు: బలిమెల జలాశయంలో ఆంధ్రా వాటా నీటితో కలుపుకొని సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని అన్ని రిజర్వాయర్లలో 41.4 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని ఏపీ జెన్‌కో ఎస్ఈ (సివిల్) కెకెవి.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం గోదావరి డెల్టాకు 3500 నుంచి 4000 క్యూసెక్కుల వరకు నీటిని పంపుతున్నామని చెప్పారు.

హెల్త్ వలంటీర్లను నియమించాలి

విశాలాంధ్ర - జీకే వీధి: విశాఖ ఏజెన్సీలో గిరిజన గురుకుల పాఠశాలలో గురుకుల కళాశాలలో హెల్త్ వలంటీర్‌లను నియమించాలని, జీకేవీధి, జెర్రెల ఆశ్రమ పాఠశాలలో నాడు నేడు కింద నిర్మిస్తున్న పాఠశాలలను పూర్తి చేయాలని జీకేవీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు గుంట బుజ్జిబాబు, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలి ఐశ్వర్యలు జీకేవీధి రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు.

అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలోని తూటిపాల గ్రామంలో రాత్రి సమయాల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తు న్నారని, ఈ దోపిడీని అరికట్టాలంటూ టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఆర్‌వై.పాత్రుడు ఆధ్వర్యంలో శనివారం ఎస్సై రామ కృష్ణారావుకు వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 297లో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, గోవిందా, నర్సీపట్నం నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కోసూరు శ్రీను పాల్గొన్నారు.

వీధిదీపాలు ఏర్పాటుపై హర్షం



విశాలాంధ్ర - నాతవరం: మండలంలో సుందరకోట పంచాయతీలో కొండ మీద గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేయడం పట్ల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా సుందరకోట పంచాయతీ ఏర్పడిన తర్వాత సర్పంచ్ చింతల్లి చొరవతో స్థానిక నాయకులు రాజుబాబు స్వయంగా స్తంభాలు ఎక్కి సిరిపురం, తొరడ, పాతసిరిపురం, కె.దద్దుగుల తదితర కొండ మీద గ్రామాల్లో వీధిదీపాలు ఏర్పాటు చేశారు. తమ గ్రామాల్లో రాత్రి వీధి లైట్లు వెలడటంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యూరు: సంక్రాంతి తీర్థ మహోత్సవాలలో భాగంగా గోపవరం గ్రామంలో 40 మంది మహిళలు, వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. గ్రామ పెద్ద వైసీపీ నేత పెట్ల గాంధీ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ వారా నూకరాజు, సర్పంచ్ నూకాలమ్మ, ఉప సర్పంచ్ పాడి దారలక్ష్మి, ఎంపీటీసీ అప్పారావు చేతుల మీదుగా సుమారు 40 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, వైసీపీ నేతలు దార మల్లే శ్వరరావు, కిరణ్ బాబు, నాగయ్యమ్మ, సీతమ్మ, కొండలరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు.

పవన్‌పై విమర్శలు మాని అభివృద్ధి చేయండి

విశాలాంధ్ర - యస్.రాయవరం: పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జనసేన పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసే కన్నా అభివృద్ధిపై దృష్టి సారించాలని యస్. రాయవరం మండలం జనసేన సీనియర్ నాయకుడు గుర్రం లోవరాజు హితవు పలికారు. ఆదివారం మండలంలోని అడ్డురోడ్డులో జనసేన నాయకులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. సోముదేవపల్లి గట్టు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పులి సత్తిబాబు, మత్తి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: దేశాన్ని, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కాపాడుకోవాలంటే సి.పి.ఎం. పార్టీ ప్రతీ కార్యకర్త సైనికునిలా పనిచేయాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంతెన సీతారాం పేర్కొన్నారు. ఆదివారం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మంతెన సీతారాం, వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితులు ఏమాత్రం బాగాలేవని, ఆర్థిక సంక్షోభం దిశగా రాష్ట్రం అప్పుల ఊబిలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతుందని వారు ఆరోపించారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందని వారన్నారు. 2022లో సంభవించిన వరద సహాయం ఇంతవరకు ఇవ్వాకుండా ఏంచేస్తున్నారని వారు నిలదీశారు. రాష్ట్ర పాలన గాడితప్పిందని, అభివృద్ధి ఆనవాళ్లు కనిపించకుండా పోయాయని వారు స్పష్టం చేశారు. మతతత్వవాదులు వస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయాలని చూస్తే మట్టిలో కలిసిపోతారని వారు హెచ్చరించారు. బి.జె.పి. ఆటలు ఆంధ్రప్రదేశ్‌లో సాగవని వారన్నారు. రాబోవు ఏడాది కాలంలో కార్యకర్తలు గట్టిగా పనిచేసి ఈ నియోజకవర్గంలో కమ్యూనిస్టు జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పోలవరం నిర్వాసితుల ఉసురు ఈ ప్రభుత్వానికి తప్పకుండా తలుగుతుందని, వరద గోదావరిలో కొట్టుకుపోవడం ఖాయమని వారు స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముర్లపాటి నాగేశ్వరరావు, మేకల నాగేశ్వరరావు, లోత రామారావు వాణిశ్రీ, కుంజ సీతారామయ్య, మండల కార్యదర్శిలు సోయం చిన్నబాబు, ఐవి వెంకటేశ్వర్లు, సాయం సీతారామయ్య, వంకు సత్తిబాబు, పులి సంతోష్ కుమార్, యర్రశెట్టి శ్రీనివాసరావు, సీసం రమేష్, వడ్లది రమేష్, కుంజ నాగిరెడ్డి, కారం సుందరయ్య, కారం లక్ష్మి, సున్నం రంగమ్మ, వి.పద్మ, సున్నం నాగమ్మ, ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు నరకం చూపిస్తున్న సీఎం జగన్

టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి: ప్రభుత్వ ఉద్యోగులకు సమయానికి జీతభత్యాలు అందేలా చట్టం చేయాలని రాష్ట్ర ఉద్యోగుల సంఘం రాష్ట్ర గవర్నర్‌కు నివేదించడం దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్లో తొలిసారి అని జగన్ రెడ్డి ప్రభుత్వం అసమర్ధతకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ముఖ్యమంత్రి పని తీరుపై విరుచుకుపడ్డారు. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తామని డిఎలు సకాలంలో చెల్లిస్తామని మెరుగైన పిఆర్సి ఇచ్చి ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటుందని, మాయమాటలు, కల్లబొల్లి కబుర్లుచెప్పి, నంగనాచి మాటలు చెప్పి, అన్ని వర్గాలను నిలువున ముంచి వేశారని జరిగిన అన్యాయాల్ని ప్రశ్నిస్తే తట్టుకోలేక ఉద్యోగ వర్గాలని విభజించి రెండుగా చీల్చి వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఇది జగన్ రెడ్డికి విద్యాశాఖ మంత్రి బొత్స తగదని నాగ జగదీష్ అన్నారు. ఉద్యోగులకు పెన్షనర్లకు ఏనాడైనా ఒకటవ తేదీన జీతాలు చెల్లించరా అని ముఖ్యమంత్రిని నాగ జగదీష్ ప్రశ్నించారు. ఉద్యోగాలకు చెల్లించవలసిన ఆర్థిక ప్రయోజనాలు విషయంలో ప్రభుత్వం ఉల్లంఘూలకు అనేక వేల మంది పదవి విరమణ చేసినప్పటికీ వారు దాచుకున్న రావలసిన ప్రావిడెంట్ ఫండ్ సరెండర్ లీవ్ జిఐఎస్ మొదలగు ఉద్యోగుల సొమ్మును 22 వేల కోట్లను దారి మళ్లించడం జగన్ రెడ్డి ప్రభుత్వంలోనే చూస్తున్నామని ఇదేనా ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటే జగన్ రెడ్డిఅని నాగ జగదీష్ ప్రశ్నించారు. అనేకమంది ఉద్యోగులు వారు దాచుకున్న పిఎఫ్‌ని వారి కుమార్తెలకు పెండ్లి ఖర్చుల నిమిత్తం అడ్వాన్స్‌గా పెట్టుకున్న అభ్యర్థులను నెలలు గడుస్తున్నా వివాహ సమయం దగ్గర పడుతున్న వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు తప్ప నేటికీ చెల్లించలేదని నాగ జగదీష్ ఆవేదన వ్యక్తపరిచారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా జగన్ రెడ్డి తాత్కాలిక భృతి కంటే ఫిట్మెంట్ పిఆర్సి ఇచ్చారని తాత్కాలిక భృతి 27% ఇస్తే పిఆర్సిలో నాలుగు శాతం తగ్గించి ఇచ్చిన ఘనత జగన్ రెడ్డి కే దక్కిందని నాలుగు డి ఏ లు ఇవ్వలేనని ప్రభుత్వం చేతులెత్తేసిందని ఏడు డిఏలు బకాయిలు పెట్టారని చెల్లించని డి ఏ లు మీద కూడా ఇన్కమ్ టాక్స్ కట్ చేసిన ఘనత వైసిపి ప్రభుత్వం లోనే చూస్తున్నామని అదేవిధంగా సరెండర్ లీవులు మెడికల్ రీయంబర్స్మెంట్ ఎన్ క్యాష్ కావడం లేదని పోలీసులకు ఇచ్చిన ప్రధాన హామీ వీక్లీ ఆఫ్ అమలు కావడం లేదని అనేక సమస్యలతో సతమతం అవుతున్న ఉద్యోగ వర్గాలను మాట్లాడితే బెదిరించడం విభజించడం వారు హక్కులను కాలరాయడం గతంలో ఎన్నడు లేని నిబంధనలను పెట్టి వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగిస్తున్నారని జగన్ రెడ్డి పాలన ఒక నియంత పాలనగా చూస్తున్నామని నాగ జగదీష్ మండిపడ్డారు. గవర్నర్ సిఎస్‌ను పిలిచి ఉద్యోగుల జీతాలు విషయం మాట్లాడడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిని వారి సమస్యలను పరిష్కారం మార్గంగా గవర్నర్ చర్యలు తీసుకోవాలని అదే విధంగా ఆర్థిక శాఖలో పెండింగ్ ఉన్న ఉద్యోగుల బిల్లులకు మోక్షం కలిగించే విధంగా గవర్నర్ తగు చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి పార్లమెంట్ అధికార ప్రతినిధి కడిమిశెట్టి నరసింహారావు (సింగ్) తదితరులు పాల్గొన్నారు.

మరిడిమాంబ అమ్మవారి జాతర

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం గ్రామదేవతలో ఒకరైన మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. సుమారు 16 కుల సంఘాలు కలిగిన ఈ గ్రామానికి ప్రధానంగా ప్రతి ఏడాది జనవరి 22వ తేదీన ఈ జాతరను ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ వార్డ్ టిడిపి అధ్యక్షులు మజ్జి సోమేష్ తన తనయుడు కుశాల్ జ్ఞాపకార్థం అమ్మవారి ఫోటో ఫ్రేమ్లను భక్తులకు పంపిణీ చేశారు.

పేదలకు రేషన్ బియ్యం కూడా ఇవ్వలేరా ?

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 88వ వార్డు నరవలో 250 కుటుంబాలకు రేషన్ బియ్యం, సరుకులు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం ఇబ్బంది పెడుతోందని జనసేన నాయకులు వబ్బిన జనార్దన శ్రీకాంత్ మండిపడ్డారు. ఈ మేరకు బాధితులతో కలిసి అధికారులకు వినతి పత్రం అందజేసారు. అనంతరం శ్రీకాంత్ మీడియాతో మాట్లాడుతూ అధికారుల మధ్య అవగాహన లేకపోవడం వలన కుంటి సాకులు చెబుతూ, నరవ గ్రామంలో ప్రతీనెలా రేషన్ సరుకులు ఇవ్వకుండా పేదప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నూతన విధానంలో రేషన్ సరుకులు కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. ఒకోసారి అర్ధరాత్రి సమయంలో రేషన్ బియ్యం తీసుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బొడ్డు నాయుడు, గవర శ్రీను, రాడీ పెంటారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం - పాడేరు బస్ సర్వీసులు నడపాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరుకు డివిజన్ కేంద్రమైన రంపచోడవరం నుంచి ఆర్టీసీ బస్ సర్వీసులను నడిపేలా రోడ్డు రవాణా శాఖ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సుమారు మూడు వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న పాడేరు జిల్లా కేంద్రంకు సామాన్య ప్రజలు వెళ్ళాలంటే ఎన్నో వ్యయ ప్రయాసలు పడాల్సిన పరిస్థితి ఉందని కనీసం రెండు సార్లు రాకపోకలు సాగించేలా బస్ సర్వీసులు నడపాలని కోరుతున్నారు.

అభయాంజనేయ స్వామి ఆలయానికి పైలా విరాళం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని చినగోగాడ గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయానికి మాడుగుల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు 50వేల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల అభ్యర్థన మేరకు ఈ సాయాన్ని ప్రకటించామన్నారు. ఈ నగదును త్వరలో కమిటీ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దేపల్లి చిన్నఅప్పారావు, బలిజ కుమార్, ఏ రామారావు, పడాల అప్పలనాయుడు, పడాల కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనాధ పిల్లలకు బట్టలు, నోట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర - పాడేరు: నవజీవన్ నిరశ్రిత సేవా కేంద్రంలో 21మంది అనాధ పిల్లలకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు బుక్క జగదీష్, సోనాయి, సన్యాసమ్మ టీచర్, సోనాయి, భీమరాజు కలిసి ఆదివారం బట్టలు, బాక్సులు, నోట్ బుక్స్, 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అనాధ ఆశ్రమంలో ఎటువంటి సమస్యకైనా మా తరపున చేయాల్సిన సహాయ సహకారాలు మీకు పూర్తిగా చేస్తానన్నారు. అనాధి పిల్లలు అంటే దేవుళ్లతో సమానమని అటువంటి పిల్లలకు మనం సహాయం అందించడానికి మనసు తృప్తిగా ఉంటుందన్నారు. ఇటువంటి పిల్లల కోసం అనేకమంది ముందు వచ్చి సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ నిరశ్రిత సేవా కేంద్రము సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించిన ఎస్పీ

విశాలాంధ్ర - అనకాపల్లి: ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో అనకాపల్లిలో ప్రారంభమైన కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్ష ప్రక్రియను జిల్లా ఎస్పీ గౌతమి శాలి పర్యవేక్షించారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్తున్న అభ్యర్థుల హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులను ఎస్పీ స్వయంగా పరిశీలించి, పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులను అనుమతించారు. ప్రతీ అభ్యర్థిని అక్కడే విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది ఫ్రిస్కింగ్ చేసి, అనుమతించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల సీటింగ్, ఇతర సౌకర్యాల సమీక్షతో పాటు పరీక్షలు ఎలా నిర్వహించాలో ఇన్విజిలేటర్లకు, పోలీసు అధికారులు, సిబ్బందికి సూచించారు. కాపీయింగ్, తదితర అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగేలా పక్కాగా చర్యలు చేపట్టారు.

కోడిపందేల శిబిరంపై దాడి

విశాలాంధ్ర - కొయ్యూరు: కోడిపందాలు శిబిరంపై కొయ్యూరు పోలీసులు మెరుపు దాడులు నిర్వహించి 11 మంది పందెం రాయులను అదుపులోకి తీసుకొని ఐదు కోడిపుంజులను స్వాధీన పరుచుకున్నారు. మండలంలోని అంతాడ కొత్తపల్లి గ్రామ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో కొయ్యూరు సీఐ స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు, మంప ఎస్సైలు రాజారావు, లోకేష్ కుమార్ పోలీస్ ఏపీఎస్పీ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 11 మంది పందాలు ఆడుతున్న వారిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి ఐదు కోడి పుంజులను స్వాధీనపరచుకున్నట్లు సిఐ స్వామి నాయుడు తెలిపారు. పేకాట కోడిపందాలు వంటి జూద క్రీడలు నిర్వహించిన ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

పేదలకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన పల్లి పాలబాబు జ్ఞాపకార్థం ప్రేమ సమాజంలోని పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. స్టీల్ ప్లాంట్ విశ్రాంత ఉద్యోగి అయిన పాలబాబు ప్రతీ ఏడాది ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. ఈ కార్యక్రమంలో ప్రేమసమాజం కార్యదర్శి ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాంబ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి జిల్లా కేంద్రంలో ముఖ్య నేతలు, ఉన్నతాధికారులు భద్రత, శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలో ఆదివారం పాడేరు పోలీస్ ఆధ్వర్యంలో బాంబు డిస్పోసల్ టీమ్ ముమ్మర తనిఖీలు చేపట్టారు. మండలంలోని గుత్తుల పుట్టు, పాడేరు నుండి డి గొందురు వరకు బిడి చెకింగ్ నిర్వహించారు. అనుమానిత ప్రదేశాల్లో క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, అతిథి గృహాలను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రిపబ్లిక్ డే సందర్భంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అదనపు బలగాలతో పూర్తి భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పాడేరు సీ ఐ సుధాకర్ తెలిపారు.

రోడ్డు మధ్యలోనే నీటి గుంత



విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం - బోని రోడ్డులో చందక జంక్షన్ వద్ద రోడ్డు మధ్యలోనే ఏర్పడిన నీటి గుంత వలన వాహనదారులు, ప్రయాణికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. అనందపురం నుండి బోని రోడ్డులో నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి. ప్రతిరోజు రైతులు వేకువ జామున ఆటోలు బైకులపై మార్కెట్‌కు కూరగాయలు వివిధ పనుల మీద కొరకు మార్కెట్ కి వస్తుంటారు. రాత్రి వేళలో ప్రయాణాలు సాగించేటప్పుడు రోడ్డుపై ఏర్పడిన గుంత కనబడక పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి. రోడ్డు ఏర్పాటు చేసేటప్పుడు ఈ ప్రాంతంలో మధుము ఏర్పాటు చేసి నీరు పోవడానికి కల్వర్టు ఏర్పాటు చేయవలసి ఉన్నది. అప్పట్లో నీటి గుంతలపై పలు పత్రికల్లో కథనాలు కూడా వెలువడ్డాయి. అయినా కాంట్రాక్టర్ ఈ జంక్షన్‌లో రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో నీటి నిల్వలు పెరిగి నీటి గుంతలుగా తయారయ్యాయి. దీంతో వేసిన రోడ్డు నీటి ప్రవాహానికి గురై గుంతలుపడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ రోడ్డు ద్వారా ప్రజా ప్రతినిధులు అధికార యంత్రాంగము ప్రయాణించిన చూచి చూడనట్టు వదిలేయడంతో చందక గ్రామస్తులు వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ గుంతను పూడ్చి ఎగువ నుండి వచ్చే నీరు పోవడానికి ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికే షరతులు

టీడీపీ నేత నజీర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: యువనేత లోకేష్ పాదయాత్రను అడ్డుకోటానికే సాధ్యంకాని షరతులు,నిభందనలు విధిస్తున్నారని తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నజీర్ మండి పడ్డారు. లోకేష్ పాదయాత్రకు ఇంకా అనుమతులు రాని నేపథ్యంలో ఆదివారం నజీర్ మీడియాకు పంపిన ప్రకటనలో లోకేష్ పాదయాత్ర కోసం డీజీపీ కోరిన వివరాలు హాస్యాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో పాదయాత్రలు చేసిన వారికెవరికైనా ఏ ప్రభుత్వాలైనా ఇన్ని నిభందనలు, షరతులు విధించాయా అని ఘాటుగా ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుతం పై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత,తెలుగుదేశం పార్టీకి లభిస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక అక్కసుతో లోకేష్ పాదయాత్ర ను ప్రారంభించకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు.నాటి తెలుగుదేశం ప్రభుత్వం జగన్ పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా భద్రత కల్పించిన విషయం జగన్మోహన్ రెడ్డి గుర్తెరగాలని సూచించారు. తల్లి విజయమ్మ మీడియాతో పాదయాత్రలపై చేసిన వ్యాఖ్యలు చూసైనా జగన్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు.కోర్టులు ఎన్ని మొట్టికాయలు వేసిన పోలీసులు తమ తీరు మార్చుకోకుండా వైసీపీ పార్టీకి అనుకులంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,పోలీసుల అనుమతి లభించినా లభించకపోయినా తమ నేత లోకేశ్ పాదయాత్ర జరుగుతుందని నజీర్ ఘంటాపథంగా ప్రకటించారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా టీడీపీ విజయం తధ్యం

విశాలాంధ్ర - చింతపల్లి: సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెదేపా విజయం తధ్యమని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. మండలంలోని చౌడుపల్లి, చింతపల్లి పంచాయతీలలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ వైకాపా పరిపాలనలో రాష్ట్ర ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. గిరిజన ప్రాంతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడే అభివృద్ధి జరిగిందన్నారు. ఉన్నత విద్యను అభ్యసించిన యువతను వైకాపా సర్కారు తూతూ మంత్రంగా సచివాలయ ఉద్యోగాలు, గ్రామ వాలంటీర్లు గా నియమించి అన్యాయం చేశారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా అభివృద్ధి జాడలేదన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి, చౌడుపల్లి పంచాయతీ వైసీపీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వంద మంది టిడిపిలో చేరారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు చల్లంగి లక్ష్మణ్ రావు, దేవూరి వెంగళయ్య, అరకు పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి జ్ఞానేశ్వరి, క్లస్టర్ ఇంచార్జ్ రాము, నాయకులు అప్పారావు, చిన కాసిం వల్లి, శ్రీధర్ కృష్ణవేణి, ఈశ్వరమ్మ, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

1/70ని పటిష్టంగా అమలుచేయాలి

విశాలాంధ్ర - హుకుంపేట: ఆదివాసులకు కవచంగా ఉన్నా 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి, మండల కేంద్రంలో గిరిజనులు షాపులు, కట్టుకొనుటకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని ఆదివారం అఖిలపక్షం నాయకులు సమావేశం అయ్యారు. గిరిజనేతరులు అక్రమ కట్టడాలు ఆపాలని, బినామీదారులపై తగు చర్యలు చేపట్టాలని, 1/70 చట్టం పటిష్టంగా మండల కేంద్రంలో అమలు చేయాలని, గిరిజన నేతరులు అక్రమంగా నిర్మించిన శ్వాసత్వ గృహాలు, షాపులు, తక్షణమే తొలగించాలన్నారు.

గిరిజన నేతరుల ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మించినందుకు ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేయాలని, ఆదివాసుల జీవన ఉపాధి కొరకు మండల కేంద్రంలో షాపులు నిర్మించుటకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని అఖిలపక్షం తీర్మానం చేయడం జరిగిందన్నారు. అనంతరం స్థానిక గిరిజన సంఘం కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా హై స్కూల్ వరకు పలు నినాదాలతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్ శెట్టి లక్ష్మణుడు, వైస్ ఎంపీపీ ఎస్ కొండలరావు, వైసీపీ నాయకులు జి.చిన్నసత్యం, ఎన్.సత్తిబాబు, వెంకట్, సర్పంచులు సాంబ, పాడి పోతు రాజు, సుబ్బారావు, వెంకటరావు, బీఎస్‌వి నాయకులు రాంబాబు, దేవన రాజు మత్స్యరాజు, సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్ రావు, జనసేన నాయకులు రాజు, సాయిబాబా, టీడీపీ మండల అధ్యక్షుడు కొర్ర తులసి రావు, కామేష్, లక్ష్మయ్య, గ్రామ పెద్దలు, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



విశాలాంధ్ర - మాకవరపాలెం: మాకవరపాలెం మండలంలో 1987లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అపూర్వ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 35 ఏళ్ల తర్వాత అప్పట్లో చదువుకున్న వారంతా కలవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పాఠశాలలో చదువుకునేటప్పుడు చేసిన అల్లర్లను గుర్తు చేసుకున్నారు.

ఇంటెల్ కోర్ ప్రాసెసర్ శక్తితో లెనెవో ల్యాప్‌టాప్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అంతర్జాతీయంగా సాంకేతిక అగ్రగామి సంస్థ లెనెవో నేడు దేశంలో మొట్టమొదటి సారిగా అత్యాధునిక 13వ తరపు ఇంటెల్ కోర్ ప్రాసెసర్స్‌తో తీర్చిదిద్దిన ల్యాప్‌టాప్‌ను విడుదల చేసింది. ఈ ప్రీమియం లెనెవో యోగా 9ఐను వైవిధ్యత కోసం తీర్చిదిద్దారు. దీనిలో ఇంటెల్ యొక్క అత్యాధునిక ప్రాసెసర్లు ఉన్నాయి. ఇది హైబ్రిడ్ ఆర్కిటెక్చర్ పనితీరుపై ఆధారపడి అత్యంత ఆకర్షణీయమైన పనితీరును అందిస్తుంది. ఇంటెల్ ఇవో ప్లాట్‌ఫామ్ తో కూడిన ఈ ల్యాప్‌టాప్, ప్రీమియం మొబైల్ అనుభవాలను సృజనాత్మకంగా అందించేలా తీర్చిదిద్దారు. అదే సమయంలో ఇది సిస్టమ్ బ్యాటరీ లైఫ్, స్పందన లేదా కనెక్టివిటీ పై ప్రభావాన్ని ఇది తగ్గిస్తుంది.

ఎఫ్‌పీఓ విడుదల చేసిన అదానీ ఎంటర్‌ప్రైజెస్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ జనవరి 27న ఫరదర్ పబ్లిక్ ఆఫరింగ్ (ఎఫ్‌పీఓ)ను తెరిచేందుకు ప్రతిపాదించింది. పాక్షిక చెల్లింపు పద్ధతిలో 20వేల కోట్ల రూపాయల వరకూ ఎఫ్‌పీఓ జారీ చేయనున్నారు. ఈ ఆఫర్‌లో దాదాపు 50 కోట్ల రూపాయల వరకూ విలువ కలిగిన షేర్లను అర్హులైన ఉద్యోగుల సబ్‌స్క్రిప్షన్ కోసం రిజర్వ్ చేశారు. అదానీ సంస్థ ఎఫ్‌పీఓ ప్రైస్ బ్యాండ్, ఒక్కో ఈక్విటీ షేర్‌కూ 3,112 రూపాయల నుంచి 3,276 రూపాయలుగా నిర్ణయించారు. కనీసం 4 ఎఫ్‌పీఓ ఈక్విటీషేర్లతో బిడ్‌లను దాఖలు చేయాల్సి ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ బిడ్/ఆఫర్ తేదీకి ఒక రోజు ముందుగా ఉంటుంది. ఈ ఎఫ్‌పీఓ ఆఫర్‌ను మంగళవారం జనవరి 31, 2023న మూసి వేయనున్నారు.

పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: మండలంలో ఒకప్పుడు కంచుకోటగా బలమైన నాయకత్వం కార్యకర్తలతో నీగూడమై ఉన్న తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తెచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కలిసి పనిచేయాలని మండల టిడిపి అధ్యక్షుడు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆదివారం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల్లో ప్రస్తుతం పాలక పార్టీకి ఉన్న ప్రజా వ్యతిరేక విధానాలు తెలుగుదేశం పార్టీ కి అనుకూలంశంగా మారుతుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాగాపు బాబూరావు, ముచ్చు నాగేశ్వరరావు, దాకారపు సత్యనారాయణ, కొత్తపల్లి అన్నారం జొన్నల రాంబాబు, మట్టా మెహర్ బాబా, కందికొండల గౌరీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ అమ్మవారికి రూ.60 వేల విరాళం

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఉత్తరాంధ్ర ఇలవేల్పు మాడుగుల శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి మాడుగులకు చెందిన కాంట్రాక్టర్ పతి ప్రసాదరావు (పండా బుజ్జి) సుజాత దంపతులు వారి కుమారులు సురేష్, సబిత, నాగేంద్రకుమార్, శ్రీ విద్య, సుధీర్, శ్యామల దంపతులు అమ్మవారికి బంగారు వస్తువు అలంకరణ నిమిత్తం 60 వేల రూపాయలు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజుకు అందించారు. విరాళ దాతలకు చైర్మన్ అప్పలరాజు అమ్మవారి మెమెంటో, ప్రసాదం అందించి సత్కరించారు.



అయ్యన్నను విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు లేదు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుని విమర్శించే అర్హత, స్థాయి నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్‌కు లేదని మాకవరపాలెం మండల టీడీపీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్, అయ్యన్నపాత్రుడులపై ఎమ్మెల్యే చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సీఎం మెప్పుకోసం టీడీపీ నాయకులపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. వాలంటీర్లకు 5వేల జీతాలు ఇచ్చి బ్రోకర్లుగా తయారుచేసింది మీ ప్రభుత్వమని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రకు వచ్చినప్పుడు కుటుంబంలో ఎంత మంది చదువుకుంటే అంత మందికి అమ్మఒడి ఇస్తానని చెప్పి ఇప్పుడు కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి సొంత లాభార్జన కోసం నాశిరకమైన బ్రాండ్లను తెచ్చి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతుంటున్నారన్నారు. మాజీ జెడ్పిటిసి రుత్తల శేషకుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యేకి రాజకీయ భిక్ష పెట్టింది అయ్యన్నపాత్రుడు అన్న విషయాన్ని గణేష్ మర్చిపోకూడదన్నారు. జల్లూరు ఆర్ అండ్‌బి బ్రిడ్జికి నిధులు సమకూర్చలేకపోయారని విమర్శించారు. శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు మాట్లాడుతూ అయ్యన్నపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నర్సీపట్నం వచ్చి వెళ్ళిన దగ్గర నుండి గణేష్‌కి ఎమ్మెల్యే సీటు రాదని ప్రచారం జరుగుతుందని, అప్పటి నుండి ఎమ్మెల్యే సహనం కోల్పోయి ప్రెస్‌మీట్‌లు పెట్టి అయ్యన్నను, చంద్రబాబునాయుడుని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. గణేష్ వన్ టైం ఎమ్మెల్యే అని ప్రజలు నిర్ణయించారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే దిగజారుడు మాటలు మాట్లాడకుండా అభివృద్ధిపై దృష్టిసారిస్తే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటరమణ, సీనియర్ టిడిపి నాయకులు జోగుపాత్రుడు, జెడ్.గంగవరం సర్పంచ్ వెంకట రమణ, జంగాలపల్లి మాజీ సర్పంచ్ రమణ శంకరగిరి తదితరులు పాల్గొన్నారు.